www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -296 ఆదివారం 1 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## అభివృద్ధి పద్దు పొడిచేనా..!



### నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

**ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం**

**ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్**

**పన్ను మినహాయింపులపైనే అందరి చూపు**

**ప్రధాని మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్.. నిర్మలా సీతారామన్‌కు 9వది**



న్యూఢిల్లీ,**జనవరి 31, ప్రజావినికిడి,**

కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది.మిగతా 2లో...

## చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలు





**సీఎం చంద్రబాబుపై వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్**

**టీడీపీ నేత బాజీ చౌదరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు**

**అంబటి ఇంటి వద్ద 6 గంటలకు పైగా టీడీపీ శ్రేణుల నిరసన, ఆందోళన**

**తీవ్ర ఉద్రిక్తతల మధ్య అంబటిని వజ్రవాహనంలో తరలించిన పోలీసులు**

**అంబటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీడీపీ మంత్రులు, నేతలు**

గుంటూరు,**జనవరి 31, ప్రజావినికిడి,**

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరులోని నవభారత్ నగర్ లోని నివాసం నుంచి ఆయనను తీవ్ర ఉద్రిక్తత మధ్య పోలీసుమిగతా 2లో...




## దేవదేవుడికి అపచారం చేసి అబద్ధాలా



**కల్తీ జరగలేదని ఇంకా దబాయింపులా**

**వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదు**

**సంబరాలు చేసుకోవడంపై మండిపడ్డ మంత్రి కేశవ్**

అమరావతి, **:జనవరి 31, ప్రజావినికిడి,**

కోట్లాదిమంది హిందువుల నమ్మకాన్ని దెబ్బతీసి, కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేయించి అక్రమాలకు పాల్పడ్డ వైకాపాను దేవుడు కూడా క్షమించడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవుడి మీద వారికి విశ్వాసంమిగతా 2లో...

## రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాను ఇబ్బందులు గురిచేస్తున్నారు

: నటుడు విజయ్



## మన లక్ష్యం జీరో రెబల్స్

**కనీసం 90 స్థానాల్లో జెండా ఎగరేయాలి**

**పంచాయతీలను మించిన ఫలితాలు సాధించాలి**

**బలహీనంగా ఉన్న చోట ప్రత్యేకంగా దృష్టి సారించండి**

**పురపోరుపై సీఎం దిశా నిర్దేశం**

**అమెరికా నుంచి నేతలతో జూమ్ మీటింగ్**


**పాల్గొన్న మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ గౌడ్**



హైదరాబాద్ **జనవరి 31, ప్రజావినికిడి,**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 'జీరో రెబల్స్' లక్ష్యంగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిడ కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో రెబల్స్ బెడద పార్టీని తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని ఆయన పేర్కొన్నారు. అందువల్ల మున్సిపల్ ఎన్నికల్లో అలాంటి ఇబ్బందుల్లేకుండా చూడాలని ఆదేశించారు. జీరో రెబల్స్ నినాదంతో ముందుకు పోవాలని సూచించారు. రెబల్స్‌ను బుజ్జగించి, ఒప్పించి, మెప్పించి

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం



**శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక**

**కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె**

**అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ**

ముంబై,జనవరి31:

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారుమిగతా 2లో...




## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

**పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం**

**తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

హైదరాబాద్, **జనవరి 31, ప్రజావినికిడి,**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణమిగతా 2లో...


## ముగిసిన జనజాతర

**గద్దెలు వీడిన అమ్మవార్లు**

**చిలకలగుట్ట చేరిన సమ్మక్క**

**జయజయధ్వానాలతో వీడ్కోలు**

**ఇళ్లకు పయనమైన భక్త జనం**



మేడారం, **జనవరి 31, ప్రజావినికిడి,**

మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజనమిగతా 2లో...

## బాధ్యతగల పౌరుడిగా దర్యాప్తునకు సహకరిస్తా

**నోటీసులు గోడలకు అంటించడం చట్టవిరుద్ధం**

**ఎర్రవల్లి ఫాంహౌజ్‌లోనే విచారణ జరపాలి**

**అయినా నేడు 3 గంటలకు నందినగర్‌లో అందుబాటులో ఉంటా**

**: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**



హైదరాబాద్ **జజనవరి 31, ప్రజావినికిడి,**

ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) అధికారుల నోటీసులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) స్పందించారు. సిట్ అధికారులకు నోటీసులిచ్చే అధికారమే లేదనీ,

# పేదవాడి ఆశలు నెరవేర్చేనా

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బడ్జెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బడ్జెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బడ్జెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం. వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్ ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు

# చంద్రబాబుపై అంబటి అసభ్య వ్యాఖ్యలు

(మొదటి పేజీ తరువాయి) వాహనంలోకి ఎక్కించి తరలించారు.వివరాల్లోకి వెళితే, గుంటూరులో తిరుమల లడ్డూల్లో నెయ్యి కల్తీ జరిగిందంటూ టీడీపీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వివాదంపై స్పందిస్తూ అంబటి రాంబాబు ముఖ్యమంత్రిని ఉద్దేశించి తీవ్రమైన, అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ నేతలు, కార్యకర్తలు గుంటూరులోని అంబటి నివాసం వద్దకు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. దాదాపు 6 గంటలకు పైగా నిరసన కొనసాగింది. ఈ క్రమంలో ఆయన ఇంటిపై రాళ్లు రువ్వడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాజీ చౌదరి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నల్లపాడు పోలీసులు అంబటిపై కేసు నమోదు చేశారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ, పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేసి ప్రత్యేక వజ్రవాహనంలో అక్కడి నుంచి తరలించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు కూడా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.అంబటి వ్యాఖ్యలను మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, నిమ్మల రామానాయుడు, హోం మంత్రి అనిత, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. అంబటి వ్యాఖ్యలు 'దుర్మార్గం', 'నీచం' అని అభివర్ణిస్తూ, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబును దూషించిన మీడియా వైరల్ కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణుల్లో ఆగ్రహం పెల్లు బుకింది. తెలుగు మహిళలు గుంటూరు నగరంలోని అంబటి రాంబాబు ఇంటి వద్దకు చేరుకుని నిరసనకు ప్రయత్నించారు. అయితే అప్పటికే ఆయన ఇంటి వద్దకు వైసీపీ శ్రేణులతో పాటు రౌడీషీటర్లు చేరుకున్నారు. వారు తెలుగు మహిళల వెంటపడి తరిమికొట్టారు. విషయం తెలుసుకున్న టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున అంబటి ఇంటి వద్దకు వెళ్లే ప్రయత్నం చేయగా, పోలీసులు వారి ని అక్కడ అడ్డుకున్నారు. ఇంటి వద్ద నడిరోడ్డుపై మరోసారి రెచ్చిపోయిన అంబటి.. అక్కడే మీడియాతో మాట్లాడుతూ, మరోసారి చంద్రబాబును ఉద్దేశించి ఇష్టానుసారంగా మాట్లాడారు. "చంద్రబాబును నేను తిట్టలేదు. నన్ను చంపడానికి కర్రలు, రాడ్లతో టీడీపీ కార్యకర్తలు, మహిళలు రావడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేసే క్రమంలో క్షణికావేశంలో అలా మాట్లాడా ల్సి వచ్చింది. నన్ను తిడుతున్న మహిళలను నేను కూడా ఒక మనిషిగా తిట్టకూడదా? చంద్రబాబుకు, లోకేశ్‌కు, ఆయన నడిపిస్తున్న రెడ్ బుక్‌కు నా ఇంట్లో కుక్క కూడా భయపడదు. దమ్ముంటే అరెస్టు చేసుకోండి. అరెస్టుకు సిద్ధంగా ఉన్నా... బెయిల్ కూడా తీసుకోను... జైల్లో ఉంటా... నీ సంగతి తెలుస్తా.. ఐ డోంట్ కేర్... నేను పారిపోను. ఇంట్లోనే ఉంటా... ఇది తెగింపు కాదు పిల్లిని కట్టేసి కొడితే పులిలా మారుతుంది. ప్రస్తుతం నేను కూడా అలానే..." అంటూ తనను పులిలా అభివర్ణించుకున్నారు..

**అంబటి రాంబాబుకు జగన్ ఫోన్**
**దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సీఎం**

అంబటి రాంబాబుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్ చేశారు. టీడీపీ దాడికి గురైన అంబటిని పరామర్శించి ధైర్యం చెప్పిన వైఎస్ జగన్.. రాష్ట్రం జంగిల్‌రాజ్‌గా మారిపోయిందన్నారు. చంద్రబాబు ఆటవిక రాజ్యాన్ని నడుపుతున్నారని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు దుర్మార్గాలు రోజురోజుకూ పెరిగిపోయాయన్న వైఎస్ జగన్.. ఉద్దేశపూర్వకంగానే హత్యాయత్నం, దాడులకు దిగారన్నారు. ప్రజలన్నీ చూస్తున్నారు. ఈ అరాచకపాలనను ప్రజలు సహించబోరు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు ప్రేక్షకుల్లా వ్యవహరించారు. అంబటికి పార్టీ మొత్తం అండగా ఉంటుంది' అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అంబటిపై టీడీపీ గూండాల హత్యాయత్నాన్ని వైఎస్సార్‌సీపీ సీరియస్‌గా తీసుకుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆందోళన వ్యక్తం చేసింది. లడ్డూ విషయంలో సిట్ ల్యాబ్ రిపోర్టుల ఫలితాలతో అడ్డంగా దొరికిపోవడంతో బాబు హింసను రాజేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఆరోపించింది. దాంట్లో భాగంగానే వరుస దాడులు జరుగుతున్నాయన్న వైఎస్సార్‌సీపీ.. పథకం ప్రకారమే అంబటిపై హత్యాయత్నం చేశారని పేర్కొంది. అంబటిపై హత్యాయత్నాన్ని కేంద్ర హాళంశాఖ దృష్టికి వైఎస్సార్‌సీపీ తీసుకెళ్లనుంది. కేంద్ర హోంశాఖకు వైవీ సుబ్బారెడ్డి లేఖ రాయనున్నారు.

# మన లక్ష్యం జీరో రెబల్స్

(మొదటి పేజీ తరువాయి)

వారితో నామినేషన్లను ఉపసంహరింపజేయాలని కోరారు. పార్లమెంటు నియోజకవర్గాలకు ఇన్‌చార్జులుగా ఉన్న మంత్రులు ఈ బాధ్యతను భుజానికెత్తుకోవాలని మార్గదర్శనం చేశారు. జిల్లాల్లోని నేతల మధ్య విభేదాలను రెండు రోజుల్లో పరిష్కరించాలని సీఎం నొక్కి చెప్పారు. కనీసం 90 మున్సిపాల్టీల్లో పార్టీని గెలిపించి, కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలని పిలుపునిచ్చారు.దాదాపు రెండు వారాలపాటు విదేశీ పర్యటనలో బిజీబిజీగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డిడ మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించారు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకున్న ఆయన శనివారం అమెరికా నుంచి కాంగ్రెస్ నేతలతో జూమ్ మీటింగ్ నిర్వ హించారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూఎన్నికల ప్రచారం, ఎజెండా తదితరాంశాలపై చర్చించారు. పార్టీకి తలనొప్పిగా మారిన వర్గపోరు, ఆధిపత్య పోరును ఎలా అధిగమించాలనే అంశాలపై ఆయన నేతలతో సమాలోచనలు చేశారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ నుంచి క్షేత్రస్థాయి దాకా నేతలందరూ మంచి ఐక్యతను ప్రదర్శించారని, ఇప్పుడు కూడా అదే ఐక్యతను ప్రదర్శించటం ద్వారా మున్సిపోల్స్‌లో కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చాలని ఆయన ఆకాంక్షించారు. ఇదే సమయంలో పార్టీ బలహీనంగా ఉన్నచోట గెలుపు కోసం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అవసరమైతే ఆయా మున్సిపాల్టీల్లో చేరికలను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు ఈ బాధ్యతలను తీసుకోవాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు దక్కించుకున్నప్పటికీ కొన్ని కీలక ప్రదేశాల్లో పార్టీ పట్టు కోల్పోయిందని సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యంగా కొందరు ఎమ్మెల్యేల సొంత గ్రామాల్లో సైతం పార్టీ ఓడిపోవటం మైనస్ అయ్యిందని చెప్పుకొచ్చారు. ఈసారి అలాంటి పొరపాట్లు జరక్కుండా చూసుకోవాలని, నేతలందరూ అలర్ట్‌గా ఉండాలని హెచ్చరించారు. ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేందుకు టీమ్ వర్క్ చెయ్యాలని సీఎం నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని ప్రతిపక్షాలు ప్రచారం చేశాయని గుర్తు చేశారు. అలాంటి ఫేక్ సర్వేలు, ఫేక్ ప్రచారాలు చూసి నాయకులు ఆందోళన చెందొద్దని సూచించారు. ఆ ఉప ఎన్నికలో టీమ్ వర్క్ చేసి ఘన విజయం సాధించామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో సైతం అదే వ్యూహంతో ముందుకు వెళ్దామంటూ సీఎం సూచించారు.

**రేపు హైదరాబాద్‌కు సీఎం.. 4వ తేదీ నుంచి ప్రచారం**

ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి సోమవారం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఈనెల 4వ తేదీ నుంచి ఆయన పూర్తిస్థాయిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 4న మిర్యాలగూడలో, 5న కరీంనగర్ జిల్లా చొప్పదండిలో ఆయన ఎలక్షన్ ప్రచారం నిర్వహిస్తారు. 6న నిజామాబాద్ రూరల్, 7న వికారాబాద్ జిల్లా పరిగి, 8న భూపాలపల్లిలో సీఎం ప్రచార సభలు నిర్వహించనున్నారు.

# దేవదేవుడికి అపచారం చేసి అబద్ధాలా

(మొదటి పేజీ తరువాయి)

లేకపోవచ్చుగానీ, భక్తులుగా మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్‌ఐ నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని.. ఇదే విషయం సిట్ అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు. వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణలు కోరాల్సింది పోయి, తప్పే జరగనట్లు ప్రజలను మోసం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ ్ ÷ర్ అయ్యారు. జరుగుతున్న విపరీత ప్రచారాలు చూసి తట్టుకోలేకే వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నామే తప్ప.. తిరుమల శ్రీవారి విషయంలో రాజకీయం చేసే ఉద్దేశం తమకు లేదని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా? అని మంత్రి పయ్యావుల అన్నారు.

# ముగిసిన జనజాతర

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు. పూజారుల బృందానికి చుట్టూ మూడంచెల భద్రతతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ సహా పలువురు ఉన్నతాధికారులు వనప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. మొత్తంగా మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు . నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. తల్లుల వనప్రవేశంతో వన జాతర పూర్తయ్యింది. సాయంత్రం సమయంలో గద్దెలను పరిశుభ్రం చేసి, గిరిజన పూజారులు అమ్మవార్లకు సంప్రదాయ పూజలను నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటల సమయంలో డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ దేవతల పనప్రవేశం కార్యక్రమం ఆరంభమయ్యింది. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే ఈ మహాఘట్టం జనవరి 28 నుంచి 31వరకు జరుగగా.. శనివారం సాయంత్రం వరకు భక్తులు మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. జంపన్నవాగులో పుణ్య స్నానాలను ఆచరించి వన దేవతలకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకున్నారు. సమ్మక్క సారలమ్మలకు చీర, ఒడిబియ్యం, సారె పోసి దేవతలను మనసారా కొలుచుకున్నారు. సమ్మక్క ప్రధాన పూజారులు కొక్కెర కృష్ణయ్య, సిద్దబోయిన మునీందర్, సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్యలు పూజల అనంతరం పనప్రవేశం చేయిస్తారు. సమ్మక్కతల్లి చిలుకల గుట్టకు వెళ్లనుండగా సారలమ్మ కన్నెపల్లికి చేరుకోనున్నారు. అదేవిధంగా ఏటూరునాగారం మండలం కొండాయికి గోవిందరాజు, మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల కు పగిడిద్ద రాజును తిరిగి చేర్చనున్నారు. ఈ తంతుతో మహాజాతర ముగిసింది. అమ్మవార్ల దర్శనం అనంతరం మళ్లీ వస్తాం తల్లీ అంటూ భక్తులు ఇండ్లకు పయనమయ్యారు. జాతరలో చివరిరోజు మేడారంలోని వనదేవతలను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మహిళా శిశు అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ అమ్మవార్లకి మొక్కులను సమర్పించారు. అనంతరం దేవాదాయ శాఖ అధికారులు వారికి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. హైకోర్టు జడ్జిలు సృజన, రాణి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో భక్తులు నానా అవస్థలు పడ్డారు. దర్శనం సాఫీగా జరిగినా, రిటర్న్ జర్నీ ఇబ్బందులు మాత్రం తప్పడం లేదని వాపోయారు. గంటల కొద్దీ బస్సుల కోసం వేచి ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

(మొదటి పేజీ తరువాయి)

సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

## రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాను ఇబ్బందులు గురిచేస్తున్నారు: నటుడు విజయ్

తాను నటించిన 'జన నాయగన్' చిత్రం విడుదల ఆలస్యం కావడంపై నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ స్పందించారు. తాను రాజకీయాల్లోకి రావడం వల్లే తన సినిమాను ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తన కారణంగా నిర్మాతకు నష్టం జరుగుతోందని అన్నారు.

తన నిర్మాతల గురించి ఆలోచిస్తే బాధగా ఉందని అన్నారు. రాజకీయ రంగంలోకి వచ్చేటప్పుడు వీటన్నింటికి సిద్ధపడ్డానని ఆయన పేర్కొన్నారు. తన సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించానని అన్నారు.వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 9న విడుదల కావాల్సింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలికంగా స్టే విధించగా, నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన సుప్రీంకోర్టు, మద్రాస్ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈ నెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసిన డివిజన్ బెంచ్, దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బాధ్యతగల పౌరుడిగా దర్యాప్తునకు సహకరిస్తా

అది తన రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని తెలిపారు. వారు వ్యవహరించిన తీరు చట్టాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పుల ను సిట్ అధికారులు తుంగలో తొక్కారని అన్నారు. సిట్ అధికారుల నోటీసుకు కేసీఆర్ శనివారం బదులిచ్చారు. జూబ్లీహిల్స్ ఏసీపీకి లేఖ రాశారు. ఈ మేరకు కేసీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. సిట్ అధికారులు రెండు సార్లు ఇచ్చిన నోటీసులు చట్టవిరుద్ధమనీ, చట్టాలను అతిక్రమించి ఇచ్చారని తెలిపారు. మొదటి నోటీసుకు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉండటం వల్ల వేరే రోజు విచారణ తేదీ ఇవ్వాలన్నానని గుర్తు చేశారు. 65 ఏండ్లపైబడిన వ్యక్తులను వారు నివసించే చోటనే విచారించాలని చెప్పే సెక్షన్ 160 సీఆర్‌పీసీ నిబంధనలను ప్రస్తావించానని తెలిపారు.

తదుపరి నోటీసులన్నీ ఎర్రవల్లిలోని తన నివాసానికే పంపాలంటూ కోరానని పేర్కొన్నారు. ఇది చెప్పిన తర్వాత కూడా గుర్తుతెలియని వ్యక్తులు ఏసీపీ సంతకంతో ఉన్న లేఖను రాత్రి తొమ్మిది గంటలకు నందినగర్ నివాసంలోని తమ ఇంటి గోడకు అతికించినట్టు తెలుస్తోందని తెలిపారు. ఆ లేఖ ఏసీపీ పంపినట్లయితే, వారి సూచనల మేరకే అతికించినట్లయితే, ఆ లేఖను తీవ్రంగా ఆక్షేపిస్తున్నానని పేర్కొన్నారు. ఇది భారత రాజ్యాంగం, చట్టం, సుప్రీంకోర్టుల పట్ల ఏమాత్రం గౌరవం లేదనే విషయాన్ని సూచిస్తుందని వివరించారు. గతంలో సుప్రీంకోర్టు 'సతేంద్ర కుమార్ యాంటిల్ వర్సెస్ సీబీఐ' అనే కేసులో స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిందని గుర్తు చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 1 ఫిబ్రవరి 2026

## బెంగళూరులోని బిఐఈసి లో ఇండియా వుడ్ 2026

**ప్రజావినికిడి, (హైదరాబాద్):** ఫిబ్రవరి 26 నుంచి మార్చి 2 వరకు న్యూర్న్‌బర్గ్ మెస్సే ఇండియా నిర్వహిస్తున్న ఇండియా వుడ్ 2026 బెంగళూరులోని బిఐఈసి లో జరగనుందనీ పేర్కొంది. 50కుపైగా దేశాల నుంచి 1,000కు పైగా బ్రాండ్లు, సుమారు 90,000 మంది పరిశ్రమ నిపుణుల పాల్గొనడంతో ఇది ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద ఎడిషన్ అని వెల్లడించింది.
భారత్ ఈయు, ఎఫ్టిఏ నేపథ్యంలో ఎగుమతులు, సాంకేతికత గ్లోబల్ భాగస్వామ్యాలకు ఈ ప్రదర్శన బలమైన బూస్ట్ ఇస్తుందనీ పేర్కొంది.ఆటోమేషన్,స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, స్థిరత్వ ఆధారిత పరిష్కారాలపై ఫోకస్‌తో ఇండియా వుడ్ 2026 'మేక్ ఇన్ ఇండియా'కి కీలక వేదికగా నిలవనుందనీ తెలిపింది.

## క్యాన్సర్ నిపుణులు డాక్టర్ గౌస్ మోయిద్దీన్ కు మోస్ట్ ఎమర్జింగ్ ఆంకాలజిస్ట్ అవార్డు 2026 ఎంపిక

**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు డాక్టర్ గౌస్ మొయిద్దీన్ కు ఈ ఏడాది మోస్ట్ ఎమర్జింగ్ ఆంకాలజిస్ట్ అవార్డు 2026 కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈనెల ఫిబ్రవరి 3వ తేదీ మంగళవారం అంతర్జాతీయ క్యాన్సర్ నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఈ అవార్డును ప్రధానం చేస్తారని తెలిపారు.డాక్టర్ మొయినుద్దీన్ ఆంకాలజీ క్యాన్సర్ ప్రివెంటివ్ మెడిసిన్,పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలలో మంచి అడ్మినిస్ట్రేటర్గా 2018లో మహేశ్వరం చేవెళ్ల వికారాబాద్ జిల్లాలో గ్రామీణ ప్రభుత్వ ఆసుపత్రులలో గ్రామీణ నిరుపేదలకు ఎంతో ఓపికతో వైద్య సేవలు అందించారు. 2017లో ఉస్మానియా మెడికల్ కాలేజ్ నుండి ఎండి ఆంకాలజీ




క్యాన్సర్ పట్టా అందుకున్నారు. తరువాత ప్రభుత్వ ఎన్ఎంజే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ,రీజినల్ క్యాన్సర్ సెంటర్లో అసిస్టెంట్ ప్రొఫెసర్గా నీటి వరకు వైద్య సేవలు అందిస్తున్నారు. కోవిడ్ 19 మామ్మరి సమయంలో కువైట్ అధికారిగా పనిచేశారు తెలంగాణ రాష్ట్రం నుంచి వివిధ జిల్లాల గ్రామీణ ప్రాంతాల క్యాన్సర్ రోగులకు ఎనలేని సేవలు అందిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎంతోమంది రోగులను
వ్యాధిపట్ల అవగాహన కలిగిస్తూ ఉన్నతాధికారులతో ఎన్నో ప్రశంసలు అందుకున్నారు.
క్లినికల్,ప్రోగ్రాం మాటిక్ సామర్థ్యాలను విస్తృతం చేయడానికి పెయిన్ అండ్ పోలియేటివ్ కేర్ న్యూనాటల్ కేర్, ఇంటిగ్రేటెడ్ మేనేజ్మెంట్ ఆఫ్ చైల్డ్ హుడ్ ఇల్లేస్ (ఐ ఎం ఎన్ సి ఐ) మరియు సర్జికల్ స్కిల్ ఇన్ మెటర్నటీ అండ్ చైల్డ్ కంట్రోల్ ప్రోగ్రాం లలో అడ్వాన్స్ ఫెలోషిప్ శిక్షణను పూర్తి చేశారు.క్యాన్సర్ ఫలితాలను మెరుగుపరచడానికి సర్జికల్ ఇన్ థెరపీ వంటి పరిశోధనలు ఆసక్తులతో శాస్త్రీయప్రదర్శనలు
జనరల్ ప్రచూరణలతో సహా విద్య, పరిశోధన కార్యక్రమాలలో నిరంతరం పాల్గొంటున్నారు.

## అబ్దుల్లాపూర్మెట్ ఎంపీవో మధుసూదన చారి పదవి విరమణ

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సర్వ సాధారణమేనని ఉద్యోగ బాధ్యతలకు మాత్రమే విరమణ తప్ప ప్రజాసేవకు కాదని అబ్దుల్లాపూర్మెట్ ఎంపీవోగా మధుసూదాన చారి సేవలు అభినందనీయమని టిడిపి ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు బూర్గుల వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కుంటోళ్ల పరశురాములు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ హయత్ నగర్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న మధుసూదనాచారి కు ఆత్మీయ అభినందన వీడ్కోలు సభలో వారిని ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో 2002




నుండి 2007 వరకు పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారని ఊరికి ఎనలేని సేవలను అందించారని తెలిపారు. ఉద్యోగులు పనిచేస్తున్నప్పుడు చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగం చేయడం సవాల్ తో కూడుకున్నదన్నారు.ఎంపీవో వృత్తి అనేది ఎంతో గొప్పనైనదన్నారు. ఎన్నో ఆటుపోట్లకు ఎదుర్కొని పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో ఇబ్బందులున్నా వాటిని అన్నింటిని ఎదుర్కొని గ్రామాల అభివృద్ధిలో తనవంతు పాత్ర పోసిస్తూ, ప్రభుత్వం అమలు చేసే అనేక సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలకు అందజేస్తూ ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి మధుసూదనా చారి ఈ సందర్భంగా వారు కొనియాడారు. సెక్రటరీ ఉద్యోగం నుంచి అంచలంచలుగా ఎదిగి అబ్దుల్లాపూర్మెట్ లో ఎంపీవోగా పదవి విరమణ పొందడం హర్షించదగ్గ విషయమన్నారు.సమాజంలో మరింత సేవ చేయడానికి వీలు కల్పించేలా ఆయన అనుభవాలను ఉపయోగించుకోవాలని సూచించారు. అందరితో మర్యాదగా గౌరవంగా నడుచుకుంటూ సౌమ్యుడుగా పేరుపొందిన మధుసూదన చారి శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో గడపాలని కోరుతున్నామన్నారు.

## 28వ వార్డులో కాంగ్రెస్ జోరుగా ప్రచారం..

### గెలుపు దిశగా కాటం భాగ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్!



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్‌నగర్ మున్సిపాలిటీలో 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటం భాగ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్ శనివారం జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు.గాంధీనగర్ కాలనీ నాగిరెడ్డి హాస్పిటల్ వీధిలో ప్రచారానికి అద్భుత స్పందన లభించింది.కాలనీ పెద్దలు గౌరవ డాక్టర్ నాగిరెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు.బీసీ జనసేన మద్దతుతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారం ప్రజల మద్దతును స్పష్టంగా చూపించింది.ఇంటి ఇంటి ప్రచారంలో భాగంగా అభ్యర్థి సమస్యలను విన్నారు. పరిష్కారాలపై స్పష్టమైన హామీలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మసూద్ ఖాన్, బీసీ జనసేన నాయకుడు కత్తి చంద్రశేఖర అప్ప, బీసీ సంఘం సీనియర్ నాయకుడు కోనదేవయ్య,నీళ్ల రవీందర్ గౌడ్, మహమ్మద్,కబీర్ అలీ సాకేబ్,జాఫర్ ఖాన్,బీసీ జనసేన మహిళా నాయకురాలు జక్కుల జలజ, స్రవంతి రాజు,ఎం.సునీత రాజు, సింధూర,అరుణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందనతో 28వ వార్డులో కాంగ్రెస్ గెలుపు ఖాయమనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధన పాటించాలి.

### షాద్ నగర్ లో స్క్రూటినీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ నారాయణ రెడ్డి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికలలో బాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో సరిత తో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి స్క్రూటినీ ప్రక్రియను పరిశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం స్క్రూటినీ ప్రక్రియ కొనసాగుతుందని ఎవరైనా నామినేషన్ ఉపసంహరించుకోవాలని అనుకుంటే 3వ,తారీకు రోజున చేసుకోవచ్చని అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించి గుర్తులు కేటాయిస్తామని అన్నారు.రంగారెడ్డి జిల్లాలో ఆరు మున్సిపల్ కేంద్రాలు ఉన్నాయని,
మొత్తం 126 వార్డులు ఉన్నాయని తెలిపారు.ఎన్నికలు నిబంధనలకు లోబడే అభ్యర్థులు తమ ప్రచారాలను కొనసాగించాలని,ఎక్కడైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత,ఆర్డీవో సరిత,తహసిల్దార్ నాగయ్య, పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎలక్షన్ అబ్జర్వర్

### మున్సిపల్‌స్క్రూటినీ ప్రక్రియపై అధికారుల సమీక్ష

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల భాగంగా, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఎలక్షన్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్,ఆర్డిఓ శ్రీమతి సరిత నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించిన అధికారులు,ఎన్నికల సంఘం నిబంధనలు కచ్చితంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయంపై సమీక్ష నిర్వహించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా,పారదర్శకంగా స్క్రూటినీ ప్రక్రియ కొనసాగాలని అధికారులకు సూచనలు చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత కూడా పాల్గొని, నామినేషన్ల స్వీకరణ,పరిశీలనకు సంబంధించిన ఏర్పాట్లపై వివరాలు తెలిపారు.ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణం లో నిబంధనల ప్రకారం సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.




## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**భజన కార్యక్రమాలు ప్రజలను ఏకం చేయడం,మానసిక ప్రశాంతతను అందించడం,మరియు సంస్కృతిని కాపాడడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని శ్రీ అమర లింగేశ్వర గీతా భజన మండలి సభ్యులు తెలిపారు.షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.
భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన శ్రీ కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ, మరియు లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన అమర లింగేశ్వర గీతా భజన మండలి,తబలా ప్రవీణ్ కళాజ్యోతి రమేష్ చారి ఆధ్వర్యంలో దేవాలయ ఆవరణలో భక్తి గీతాలు,భజన



పాటలు ఆలపించారు.ఈ భక్తి గీతాలు ఆపన భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.భక్తి పాటలు, భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. దేవాలయంలో భజన కార్యక్రమం నిర్వహించిన శ్రీ అమరలింగేశ్వర గీత భజన మండలి సభ్యులను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ పూజా కార్యక్రమంలో లింగారెడ్డి గుడ నూతన సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్,మాజీ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆకారపు రమేష్,సుబ్రహ్మణ్యం అనే భక్తుడు వచ్చే శనివారం దేవాలయంలో అన్నదాన కార్యక్రమానికి 11వేల రూపాయల విరాళం అందజేశారు. అదేవిధంగా షాబాద్ మండలం చర్లగూడ గ్రామానికి చెందిన కే.వెంకటేష్ గౌడ్ తన కుమారుడు కీర్తిశేషులు వినోద్ గౌడ్ జ్ఞాపకార్థం 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మేడిగడ్డ తండాకు చెందిన పాత్లావత్ లాలి అనే భక్తురాలు 50 కేజీల బియ్యం,పది కిలోల పప్పు,పది కిలోల పెరుగు అందజేశారు.ఈ సందర్భంగా దాతలను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం లక్ష్మారెడ్డి అనే భక్తుడు శివస్వాములకు,
భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

### గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి

### అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత -మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,జనవరి31ప్రజావినికిడి,** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.
-----------------

## నైపుణ్యాభి వృద్ధిపై ఒక రోజు జాతీయ సదస్సు



**ప్రజావినికిడి, (అంబర్ పేట్) :** విద్యార్థుల నైపుణ్యాభి వృద్ధిపై ఒక రోజు జాతీయ సదాస్సును శ్రీమతి ఎ.శ్యామలాదేవి మహిళ డిగ్రీ కళాశాల హైదరాబాద్ బర్కత్పురాలో కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సీనర్జీ ఆఫ్ స్కిల్స్ అనే అంశంపై జాతీయ సదస్సును అత్యంత వైభవంగా నిర్వహించారు. చదువుతోపాటు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారానే విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఈ సదస్సు స్పష్టం చేసింది.ఈ సదస్సులో నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ లక్షణాలు,నూతన ఆవిష్కరణల వంటి అంశాలపై నిపుణులు ప్రసంగించారు. వివిధ కళాశాలల నుంచి అధ్యాపకులు, పరిశోధకులు, సహ విద్యార్థులు హాజరై పరిశోధనా పత్రాలను సమర్పించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రర్ డాక్టర్ నరేష్ రెడ్డి,ప్రధాన ప్రసంగకర్త డాక్టర్ దామోదర్ గుర్రపు, సభా ధ్యక్షురాలు కె.గీతారాణి,వనిత మహా విద్యాలయ, తెలంగాణ యువతి మండలి ప్రధాన అధ్యక్షురాలు పద్మజ మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి నివేదిత కుమార్, కళాశాల అనుసంధానకర్త డాక్టర్ డి.వసుంధర, కళాశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి.లావణ్య కుమారితో పాటుగా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థుల సహకారంతో ఈ సదస్సు విజయవంతమైంది

## రెడీ టూ సర్వ్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం



**ప్రజావినికిడి, (హైదరాబాద్),** అబిలియో ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సి ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా మాధాపూర్‌లోని "రెడీ టు సర్వ్ ఫౌండేషన్" వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ కార్యక్రమానికి సంస్థ సీఈఓ పి. సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు అవసరమైన కిరాణా సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సమాజంలో వృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కార్పొరేట్ సంస్థలు సామాజిక సేవలో భాగస్వాములవ్వాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ హర్ష వర్ధన్ తడకమళ్ల,హెచ్ ఆర్ మేనేజర్ వి. వెంకటేష్ చురుకైన పాత్ర పోషించారు. అలాగే సంస్థ ఉద్యోగులు అఖిలేష్ వి. కంభంపాటి అమూల్య, మిథుల్ సాయి ఎన్.రాఘువేంద్ర మాధని,రేషాండర్ పడకల, వెంకటరాజు కనకమ్ వృద్ధులతో సమయం గడిపి, వారికి మానసికంగా ఉత్సాహం కలిగేలా సహకారం అందించారు.వృద్ధాశ్రమ నిర్వాహకులు. పెద్ది శంకర్ అబిలియో ఐటీ సొల్యూషన్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు వృద్ధుల జీవితాల్లో ఆనందాన్ని నింపుతాయని తెలిపారు.సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడమే లక్ష్యంగా, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని సిఎస్ఆర్ కార్యక్రమాలు నిర్వహిస్తామని అబిలియో ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

## కుమ్మర సంక్షేమ సంఘ భవనం

### స్మశాన వాటిక నిర్మాణం కావాలి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ,డివిజన్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి శనివారం రోజు డివిజన్ కుమ్మర సంక్షేమ సంఘం నాయకులు అలాగే సంఘం పెద్దలతో కలిసి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కుమ్మర సంక్షేమ సంఘ భవన నిర్మాణానికి అదేవిదంగా స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలని వారు ఎమ్మెల్యే ని కోరడం జరిగింది.వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి కార్యక్రమాలు త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది.అలాగే సరస్వతీ నగర్ కాలనీలో ట్రంక్ లైన్ కోసం తవ్విన రోడ్లను ప్యాచ్ వర్క్ లాగా కాకుండా,పూర్తిగా వేసేలా ఆదేశించాలని డివిజన్ భారస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అలాగే కాలనీవాసులు నర్రి వెంకన్న,రామాచారిరంగారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ని కోరడం జరిగింది.అ పనిని కాలనీ వారు కోరినట్లే పూర్తి చేయిస్తానని,అందుకు కావాల్సిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని,నిధుల కేటాయింపు కూడా పూర్తయి పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలపడం జరిగింది.

# షాద్ నగర్ లో ముమ్మరంగా వాహనాల తనిఖీ





**ప్రజావినికిడి,(షాద్ నగర్)**
:తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడంలో భాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ శివరూ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వాహనాల తనిఖీలు జరుగుతున్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్ శ్రీనివాస్, అదేవిధంగా ఫరూక్ నగర్ రెవెన్యూ సిబ్బంది సాయి కార్తీక్,పలువురు పోలీసు సిబ్బంది కలిసి వాహనాలను ఇక్కడ ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు.వాహనాల తనిఖీల సమయంలో వీడియో రికార్డు చేయిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నగదు తరలింపు చట్టరీత్యా నేరమని 50వేల రూపాయల నగదు కన్నా ఎక్కువ రవాణా చేస్తే అది చట్టరీత్యా నేరమని అధికారులు తెలిపారు. శనివారం షాద్ నగర్ పట్టణ శివారులోని మిలీనియం టౌన్షిప్ సమీపంలో నగదు తనిఖీల ప్రత్యేక బృందాలు పలు వాహనాలను తనిఖీ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్న విషయం అందరికీ విదితమే.ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం,లిక్కర్ తదితర వస్తువులు పట్టుబద్ద సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో రికార్డ్ తప్పనిసరిగా ఉంటుంది. సామాగ్రి పై వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు రికార్డు చేస్తుంది.ఫ్లయింగ్ స్కాడ్ టీమ్‌లు సీజ్ చేసిన నగదును పోలీసులకు అప్పజెపుతారు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్‌కు సమర్పిస్థారు. గ్రీవెన్స్‌సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదును సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఈ బృందాలకు ఉంది. ఎలాంటి సమస్యలు ఎదురైనా కలెక్టరేట్‌లో 24గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ అందుబాటులో కూడా ఉంటుంది. మొత్తానికి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్ద ఎత్తున వాహనాల తనిఖీలు జరుగుతున్నాయి.

## సిసి కెమెరాలను ప్రారంభించిన కార్పొరేటర్ నాగోల్ సీఐ మక్బూల్ జానీ








**ప్రజావినికిడి, (నాగోల్):**
నాగోల్ డివిజన్ పరిధిలోని అనంతుల కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రజల భద్రత, శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కార్పొరేటర్ మరో కీలక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కాలనీ లో సుమారు రూ.1 లక్ష 36 వేల వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన సి.సి కెమెరాలను నాగోల్ సీఐ మక్బూల్ జానీ నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఒక్క సి.సి కెమెరా వంద మంది పోలీసులతో సమానం.నేరాలను నియంత్రించడంలోఅసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో సి.సి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రజలు నిశ్చింతగా జీవించే వాతావరణం కల్పించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.
నాగోల్ డివిజన్‌లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని, అవసరమైన ప్రతి కాలనీలో దశలవారీగా సి.సి కెమెరాల ఏర్పాటుకుచర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలీస్ శాఖతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల రక్షణకు అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు.
సి.సి కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలపై నిఘా మరింత పటిష్టమవుతుందని,ఏవైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకునేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి సి.సి కెమెరాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.
అనంతరం కార్పొరేటర్ అనంతుల కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన,ప్రజల భద్రత విషయంలో తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, సెక్రటరీ శేఖర్ రెడ్డి, కోశాధికారి రమణకుమార్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మధు సుధాన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి,రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,స్థానిక నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గద్దర్ జయంతి వేడుకల్లో మధుయాష్కి గౌడ్

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతి శాఖ, గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజు రవీంద్రభారతిలో నిర్వహించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ జయంతి వేడుకలకు మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హాజరయ్యారు. గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు గద్దర్ తన రక్తంబొట్టును చిందించారన్నారు. భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభలో ఆరోగ్యం బాగాలేకపోయినా తన ఆటాపాటలతో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఆవశ్యకత కోసం గళమెత్తరన్నారు. ఆ రోజే తీవ్ర అనారోగ్యం బారిన పడి చివరకు కన్నుమూశారన్నారు.గద్దర్ లేని లోటు స్పష్టంగా కనబడుతుందని, ఆయన బతికి ఉంటే ఈరోజు ఆపరేషన్ కగార్ పై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసే వారన్నారు.శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటించినా వినకుండా పిట్టల్లా కాల్చిపడేస్తున్న తీరుపై ప్రధాని మోడీ,అమిత్ షా లను ప్రశ్నించి, ఒప్పించేవారని పేర్కొన్నారు.
గద్దర్ ని ఢిల్లీ తీసుకువెళ్లి రాహుల్ గాంధీ



గారిని,సోనియా గాంధీని కల్పించిన రోజును మర్చిపోలేనని.. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని కలవాలని ఆరోజు ప్రత్యేకంగా అడిగారని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని చేతబట్టి రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన ఆవశ్యకతను మొట్టమొదటగా వివరించిన వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు.
కేవలం గద్దర్ జయంతి వర్ధంతులను జరపడమే కాకుండా,ప్రతి ఆరు నెలలకోసారి కల్చరల్ వీక్ ను నిర్వహించి కళాకారుల ప్రోత్సహించాలని కోరారు.ఎవరు వ్యతిరేకించినా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో గద్దర్ పేరుతో ఫిల్మ్ అవార్డులను అందజేస్తుందన్నారు.వేడుకలో సిపిఐ నేత నారాయణ



ఎమ్మెల్సీ బండా ప్రకాష్,బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,ప్రొఫెసర్ హర గోపాల్,ప్రొఫెసర్ శాంతా సిన్హా,ప్రొఫెసర్ కాశీం, సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీ,అంబేద్కర్ వాది జేబీ రాజు, సామాజిక ఉద్యమకారుడు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి వద్ద విషాద ఘటన

### తల్లీ ఇద్దరు పిల్లలు ఆత్మహత్య

### రైలుకింద పడి బలవన్మరణం

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. రైలుకింద పడి ఓ కుటుంబం బలవన్మరణానికి పాల్పడింది. శనివారం తెల్లవారుజామున చర్లపల్లి - ఘట్కేసర్ రైల్వేస్టేషన్ల మధ్య ఈ ఘటన జరిగింది. ఎంఎంటీఎస్ డౌన్‌లైన్‌లో తల్లి, ఇద్దరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్నట్టుగా రైల్వే



పోలీసులు గుర్తించారు. మృతులు బోడుప్పల్ హరితహారం కాలనీకి చెందిన పిన్నింటి విజయశాంతి రెడ్డి, విశాల్ రెడ్డి, చైతన్య రెడ్డిగా తెలుస్తోంది. గూడ్స్ రైలు లోకో పైలట్ సమాచారంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.సమాచారం అందిన వెంటనే రైల్వే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని.. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుల వద్ద రైల్వే టికెట్లు, విలువైన వస్తువులు లేవని జీఆర్పీ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబం ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి? ఆర్థికపరమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా? ఇంకా ఇతర కారణాలా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కుటుంబం ఆత్మహత్యతో బోడుప్పల్ హరితహారం కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గోదావరి పుష్కరాలకు సిద్ధం కండి

**పుష్కరఘాట్లు, రహదారుల విస్తరణపై దృష్టి**

**త్వరితగతిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**దేవాలయాల్లో వసతులపై దృష్టి పెట్టి ముందుకు సాగాలి**

**రాష్ట్రంలో రోడ్ల నిర్వహ; మరమ్మత్తులకు పెద్దపీట**

**2036 ఒలింపిక్స్ నాటికి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దాలి**

**విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సిఎస్ సమీక్ష**





హైదరాబాద్,**జనవరి 31, ప్రజావినికిడి,** వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాలకు పుష్కర ఘాట్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. గోదావరి నది తీరంలో దాదాపు 69 ప్రాంతాలలో 74 పుష్కర ఘాట్లను గుర్తించామని అధికారులు తెలిపారు. త్వరితగతిన కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి తగు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. విజన్ 2047 లక్ష్య సాధనలో భాగంగా ఈ రోజు రెవెన్యూ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీస్ లు, రవాణా, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. దేవాదాయ శాఖ పరిధిలోని ప్రముఖ ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, పరిపాలన వ్యవస్థ పై సమీక్షించారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భక్తులకు అందిస్తున్న వసతులు, భద్రత, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, రవాణా సౌకర్యాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట, వేములవాడ, భక్తుల రద్దీ ఉండే ఇతర ఆలయాల్లో దర్శన క్యూల నిర్వహణ, పార్కింగ్, త్రాగునీరు, టాయిలేట్స్, పరిసరాల పరిశుభ్రత నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ డిపార్ట్‌మెంట్ ద్వారా చేనేత కళాకారులకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సహించాలని సూచించారు. రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల శాఖ సమీక్షా సమావేశంలో భూ భారతి రికార్డుల నిర్వహణ, రైతులకు అందిస్తున్న సేవలు, భూ సర్వేలు, సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయ భవనాల నిర్మాణం, ఇ-ఫైలింగ్, లైసెన్స్డ్ సర్వేయర్లు, 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యసాధన, తదితర అంశాలపై సమీక్షించారు. క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, సెట్విన్, రాష్ట్ర మ్యూజియమ్స్ అభివృద్ధి, ఆయా శాఖల పనితీరుపై సి.ఎస్ సమీక్షించారు. ప్రస్తుత కార్యక్రమాల అమలు స్థితి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికల, తెలంగాణ 2047 విజన్ లక్ష్య సాధన పై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో రాబోయే 2036 ఒలింపిక్స్ నాటికి రాష్ట్రంలో అంతర్జాతీయ క్రీడాకారులను అధిక సంఖ్యలో తయారు చేసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రైజింగ్ 2047లో భాగంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ విధంగా క్రీడల అభివృద్ధికి యువతను గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల వైపు మరింత ఆకర్షించే విధంగా విధానాలను రూపొందించాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. యువజన సర్వీసులు శాఖ ద్వారా అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ శిక్షణ, యువత సంక్షేమ కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఉండేలా పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. క్రీడాకారులకు అందిస్తున్న శిక్షణ, కోచింగ్ సదుపాయాలు, ప్రోత్సాహకాలు, అవార్డులు, ఆర్థిక సహాయంపై సమీక్ష జరిపి ప్రతిభావంతులైన క్రీడాకారులను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎం కప్ వాట్సాప్ యాప్ ను ఆవిష్కరించారు. పర్యాటక రంగంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చారిత్రాత్మక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించాలని అన్నారు. రవాణా, రోడ్లు భవనాలు శాఖ సమావేశంలో రాష్ట్ర రహదారుల నిర్మాణం, నిర్వహణ, ప్రభుత్వ భవనాల నిర్మాణ పురోగతి, నాణ్యత ప్రమాణాలు, ప్రజలకు అందిస్తున్న సేవల సామర్థ్యం తదితర అంశాలపై ప్రధాన కార్యదర్శి సమగ్రంగా సమీక్షించారు. రహదారుల అభివృద్ధి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి కీలకమని, ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ విభాగంలో చేపట్టిన పలు ప్రభుత్వ ఆసుపత్రులు వరంగల్, ఎల్.బి.నగర్, ఆల్వాల్, సనత్ నగర్, న్యూ ఉస్మానియా, హైకోర్టు నూతన భవనం, భవన నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందించాలని, వాహనాల నమోదు, డ్రైవింగ్ లైసెన్సులు, రహదారి భద్రత చర్యల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, సెర్ప్, మిషన్ భగీరథ శాఖల పనితీరు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, గ్రామ పంచాయతీల పనితీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ఉపాధి హామీ పథకం అమలు పురోగతి, గ్రామీణ రహదారుల అభివృద్ధి, మహిళ సంఘాల బ్యాంక్ లింకేజ్, తదితర అంశాలపై సి.ఎస్ సమీక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు సకాలంలో అందేలా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. పథకాల అమలులో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పారదర్శకతను పాటించాలని అన్నారు. గ్రామాల్లో రానున్న వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, ముఖ్యకార్యదర్శులు శైలజా రామయ్యర్, సందీప్ కుమార్ సుల్తానియా, ఎన్. శ్రీధర్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, సెర్ప్ సీఈఓ దివ్య, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ శృతి ఓఝా, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హన్మంతు, దేవాదాయశాఖ డైరెక్టర్ ఎస్. హరీష్, డైరెక్టర్ స్పోర్ట్స్ సోనిబాలా దేవి, డైరెక్టర్ కల్చర్ నరసింహారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి

**తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి హాస్పిటల్ లో మృతి**





**నిజామాబాద్‌జనవరి 31, ప్రజావినికిడి,**
నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ జి. సౌమ్య చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించి శనివారం మృతి చెందారు. ఆమె మరణం పట్ల నిమ్స్ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.నిజామాబాద్ నగరంలో తనిఖీల సమయంలో గంజాయి తరలిస్తున్న ముఠా.. కారుతో డీ కొట్టడంతో ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం జనవరి 25న నిమ్స్ లో చేర్చారు. వివిధ విభాగాల నిపుణుల ద్వారా అవసరమైన అన్ని అత్యాధునిక వైద్య సేవలు, లైఫ్ సపోర్ట్ చికిత్సలు అందించారు.
వైద్యులు అత్యంత శ్రద్ధతో నిరంతర వైద్య ప్రయత్నాలు చేసినప్పటికీ, సౌమ్య ను కాపాడలేక పోయినట్టు వైద్యులు తెలిపారు. శనివారం రాత్రి 9:41 గంటలకు మృతిచెందారు. ఆమె మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్టు నిమ్స్ వైద్యులు తెలిపారు

## తుపాకీతో కాల్చి.. 6 లక్షలు దోపిడీ

**కోఠిలోని ఎస్‌బీఐ సీడీఎంలో డిపాజిట్‌కు వెళ్లిన వ్యాపారి**

**కాల్పులు జరిపి డబ్బుతో అతని స్కూటీపైనే పరార్**

**ఘటనలో ఇద్దరు దుండగులు.. ఆస్పత్రిలో బాధితుడు**



**హైదరాబాద్/జనవరి 31, ప్రజావినికిడి,**
ఇద్దరు దుండగులు.. దోపిడీ కోసం పక్కాగా స్కెచ్ వేశారు.. బ్యాంకు నగదు డిపాజిట్ యంత్రం (సీడీఎం)లో జమ చేయడానికి వచ్చిన వ్యాపారిపై కాల్పులు జరిపి.. రూ.6 లక్షల నగదుతో వ్యాపారి స్కూటీపైనే పారిపోయారు. హైదరాబాద్‌లోని కోఠిలో శనివారం ఉదయం 7 గంటల సమయంలో ఈ ఘటన జరిగిం ది. కాల్పుల్లో కుడికాలిగి తీవ్రగాయమైన వ్యాపారిని పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. సుల్తాన్‌బజార్, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి తెలిపిన వివరాల ప్రకారం.. కేరళలోని కజికోడ్‌కు చెందిన రిన్షాద్ పి.వి. (26) బంధువుతో కలిసి అక్కడ రెడీమేడ్ దుస్తుల వ్యాపారం చేస్తుంటారు. రెండు నెలలకోసారి హైదరాబాద్‌కు వచ్చి దివాన్ దేవిడీలో హోల్‌సేల్ దుస్తులు కొనుగోలు చేస్తుంటారు. ఈక్రమంలో కొన్ని రోజుల క్రితం రిన్షాద్ డబ్బులు తీసుకొని హైదరాబాద్‌కు వచ్చారు. నాంపల్లిలోని ఓ అపార్టుమెంట్‌లో స్నేహితుడు అమీర్ ఫ్లాట్‌లో బస చేశాడు. కొత్త స్టాక్ లేకపోవడం, తాము కోరిన దుస్తులు దొరక్కపోవడంతో కొనుగోలు చేయలేదు. దీనితో డబ్బులు తన ఖాతాలో జమ చేయాలని కేరళలోని బంధువు సూచించారు. ఈ మేరకు రిన్షాద్ శనివారం ఉదయం 6:30 గంటలకు స్నేహితుడు అమీర్ స్కూటీపై కోఠిలోని స్టేట్‌బ్యాంకు సీడీఎంలో నగదు జమ చేయడానికి వచ్చారు. ఆయన వెనకాలే ముఖానికి మాస్కులు ధరించిన ఇద్దరు వ్యక్తులు సీడీఎం సెంటర్‌లోకి ప్రవేశించారు.నగదు ఉన్న బ్యాగును లాక్కుని పారిపోవడానికి యత్నించారు. రిన్షాద్ ప్రతిఘటించడంతో తుపాకీతో కాల్పులు జరిపారు. అందులో ఒక బుల్లెట్ బొాధితుని కుడికాలుకు తగిలి కిందపడిపోయారు. వెంటనే దుండగులు బాధితుడి వద్ద ఉన్న స్కూటీ తాళాలు లాక్కుని.. ఆ స్కూటీపై కాచిగూడ రైల్వేస్టేషన్ వైపు వెళ్లారు. అక్కడ స్కూటీని వదిలేసి.. డీమార్ట్ సమీపంలో దుస్తులు మార్చుకున్నారు. తర్వాత ఆటోలో సికింద్రాబాద్ వైపు పారిపోయినట్టు పోలీసులు సీసీ కెమెరాల ద్వారా గుర్తించినట్టు తెలిసింది. గాయపడ్డ రిన్షాద్ వెంటనే డయల్-100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఆయనను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. బుల్లెట్ కాలి కండరం నుంచి బయటికి దూసుకెళ్లిందని, బాధితుడికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఘటనా స్థలంలో ఒక బుల్లెట్, రక్తనమూనా లు, ఆధారాలను క్లూస్‌టీమ్ సేకరించింది. దుండగులు ఉపయోగించింది దేశవాళీ తుపాకీగా నిర్ధారించినట్లు తెలిసింది.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది: జగన్

**జనవరి 31, ప్రజావినికిడి,**
ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబంపై వైసీపీ అధినేత జగన్ సంచలన ఆరోపణలు చేశారు. విశాఖపట్నంలో సుమారు రూ.5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అధికార దుర్వినియోగంతో కబ్జా చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు హలో ఇండియాడ ఇది ఒక వేక్-అప్ కాల్" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. చంద్రబాబు కుటుంబం సాగిస్తున్న భూ దోపిడీని దేశం గమనించాలని కోరారు.
రుషికొండ సమీపంలో ఉన్న 54.79 ఎకరాల అత్యంత విలువైన భూమిని చంద్రబాబు తన కుటుంబ సభ్యుడైన విశాఖ ఎంపీ శ్రీభరత్‌కు అక్రమంగా కట్టబెట్టారని జగన్ ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో స్వాధీనం చేసుకుని, ఫెన్సింగ్ వేసిన ఈ భూములను ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉచితంగా బహుమానంగా ఇచ్చిందని ధ్వజమెత్తారు. నారా



లోకేశ్ కు ఎలాంటి అధికార పరిధి లేకపోయినా, విద్యాశాఖ ద్వారా ఒక మెమో జారీ చేయించి తన తోడల్లుడికి భూములు కేటాయించేలా చక్రం తిప్పారని జగన్ మండిపడ్డారు. ఇది చంద్రబాబు కుటుంబ కుట్రలో భాగమేనని విమర్శించారు.
ఈ భూ కేటాయింపు తీర్మానాన్ని ఆమోదింపజేయడానికి చంద్రబాబు తీవ్ర ఒత్తిళ్లు, బెదిరింపులకు పాల్పడ్డారని జగన్ పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సభ్యులను భయపెట్టి ఏకపక్షంగా ఆమోదించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రయత్నించిన వైసీపీ కార్పొరేటర్లపై భౌతిక దాడులు చేసి, బలవంతంగా బయటకు పంపించారని, ఈ దాడుల్లో పలువురు గాయపడినా పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని తెలిపారు. ఈ భూ దోపిడీని అమలు చేయడం కోసమే బీసీ యాదవ వర్గానికి చెందిన వైసీపీ మహిళా మేయర్‌ను తొలగించారని, కార్పొరేటర్లను కోట్లతో కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని బుల్డోజ్ చేశారని ఆరోపించారు.
చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ ప్రభుత్వ ఆస్తులు మాయమవుతాయని, వారి కుటుంబ ఆస్తులు మాత్రం పెరుగుతాయని, ఇది ఒక పరిపాటిగా మారిపోయిందని జగన్ విమర్శించారు. చంద్రబాబు, లోకేశ్ తమ పాలనను ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారనడంలో ఎలాంటి సందేహం లేదని ఆయన స్పష్టం చేశారు.

## బెగ్గిపల్లె గ్రామంలో ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు

**కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు**

**బెగ్గిపల్లె గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ**

**లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు విచారణ**

**పథకాల అమలు తీరుపై స్వయంగా ఆరా తీసిన ముఖ్యమంత్రి**

**ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందజేత**



కుప్పం **జనవరి 31, ప్రజావినికిడి,**
ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటనలో భాగంగా ప్రజలతో మమేకమయ్యారు. శనివారం ఆయన బెగ్గిపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే స్వయంగా వెళ్లి, వారిని ఆప్యాయంగా పలకరించారు.
గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వారి యోగక్షేమాలను విచారించి, ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి ముగ్గురు లబ్ధిదారులకు తన చేతుల మీదుగా పింఛన్లు అందించారు.మునెమ్మ అనే వృద్ధురాలికి వృద్ధాప్య పింఛను, చిన్నతాయమ్మ అనే మహిళకు వితంతు పింఛను, వెంకటరామప్పకు వృద్ధాప్య పింఛను అందజేసి వారికి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రే నేరుగా తమ ఇంటికి వచ్చి పింఛను అందించడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలో భాగంగా సీఎం ఈ కార్యక్రమం చేపట్టారు.

# బడ్జెట్ అంటేనే..

## పన్నులు,రాయితీలు..కోతలు..!






**జనవరి 31, ప్రజావినికిడి,**
బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు.. కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది. యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్దంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

---------

# సొంతింటి కల ఎలాగూ లేదు

## అద్దె వ్యవస్థలో అయినా మార్పులు ఆశించవచ్చా

### బడ్జెట్ లో వెసలుబాటుకు సామాన్యలు ఎదురుచూపు



న్యూఢిల్లీ, **జనవరి 31, ప్రజావినికిడి,**:మన దేశంలో సొంత ఇల్లు కొనడం అనేది ఒక కల. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగ రీత్యా ఒక నగరం నుండి మరో నగరానికి మారే వారి సంఖ్య పెరుగుతోంది. అందుకే ఇప్పుడు అందరి చూపు 'రెంటల్ హౌసింగ్' పై పడింది. రాబోతున్న బడ్జెట్ పై సామాన్యుల నుండి డెవలపర్ల వరకు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ముఖ్యంగా అద్దె ఇళ్ల మార్కెట్ ను ఒక పద్ధతిలోకి తీసుకురావడానికి కేంద్రం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది ఇప్పుడు చర్చగా మారింది. దీనికితోడు దేశంలో గృహనిర్మాణరంగ వ్యయం విపరీతంగా పెరిగింది. స్టీల్, సిమెంట్, ఇతర వస్తువుల ధరల కారణంగా సొంతింటి కల సామాన్యుడు నెరవేర్చుకోలేక పోతున్నాడు. దీంతో అద్దె ఇళ్లే గతవుతున్నాయి. ఈ అద్దెలు నగరాల్లో విపరీతంగా ఉంటున్నాయి. ప్రస్తుతం మన దేశంలో అద్దె ఇళ్ల మార్కెట్ అంతా అసంఘటితంగా ఉంది. దీనిని ఒక ప్రొఫెషనల్ బిజినెస్ గా మార్చాలని నిపుణులు కోరుతున్నారు. 'బిల్డ్-టు-రెంట్' ప్రాజెక్టు లకు బడ్జెట్లో ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తారని బిల్డర్లు ఆశిస్తున్నారు. నిర్మాణ రంగంలో వాడే మెటీరియల్‌పై ఉ÷ తగ్గించడం ద్వారా అ÷-దదె ఇళ్ల ధరలు తగ్గే అవకాశం ఉంది. దీనివల్ల సామాన్యులకు తక్కువ ధరకే మంచి వసతులున్న ఇళ్లు లభిస్తాయి. ఈ సారి బడ్జెట్ లో ఈ పన్ను విధానాన్ని సరళతరం చేస్తే.. సామాన్యులు కూడా ధైర్యంగా పెట్టుబడులు పెడతారు. దీనివల్ల డెవలపర్ల వద్ద నగదు లభ్యత పెరిగి, మరిన్ని అద్దె ఇళ్ల ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయి. అద్దె కడితే లోన్ రావడం ఈజీ అవుతుందా? చాలా మంది యువ వృత్తి నిపుణులు తమ సంపాదనలో 30 నుండి 40 శాతం అద్దెకే ఖర్చు చేస్తారు. ఇకపోతే గృహనిర్మాణ రంగానికి భారీగా రాయితీలు ఇవ్వాల్సి ఉంది. అప్పుడే సొంతింటి కల నిజం అవుతుంది.

# డిపాజిట్లను, ఈక్విటీలను ఒకే రకంగా చూడాలి

## పన్నుల సమానత్వం పాటిస్తే మంచిది:ఎస్‌బిఐ చీఫ్

ముంబయి, **జనవరి 31, ప్రజావినికిడి,** బ్యాంకు డిపాజిట్లు, ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ల నుంచి వచ్చే రిటర్నులపై పన్ను విషయంలో సమానత్వం ఉండాలని ఎస్‌బిఐ ఛైర్మన్ కోరారు. ఈ మేరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. మంబయిలో జరిగిన ఓ బ్యాంక్ ఈవెంట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ కు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పొదుపు సాధనాల విషయంలో ప్రపంచంలో ఎక్కడా అసమానతలు లేవని, భారత్‌లోనూ ఇదే విధానం ఉండాలన్నారు. ప్రస్తుతం బ్యాంకు డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై పన్ను శ్లాబు ప్రకారం 30 శాతం వరకు పన్ను పడుతోంది. అదే లిస్టెడ్ ఈక్విటీలపై లాంగ్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ కింద రూ.1.25 లక్షలు దాటాక 12.5 శాతం, షార్ట్-టర్మ్ క్యాపిటల్ గెయిన్స్‌పై 15-20 శాతం మాత్రమే పన్ను పడుతోంది. ఈ కారణంగానే మదుపుదారులు ఎక్కువ రిటర్నుల కోసం ఈక్విటీ మార్కెట్లవైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుముఖం పడుతున్నాయని, రుణాల జారీకి నిధుల కొరత ఏర్పడుతోందని బ్యాంకర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈక్విటీ, బ్యాంకు డిపాజిట్లను ఒకే విధంగా పరిగణించాలని శ్రీనివాసులు శెట్టి కోరారు. ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్లకు గతంలో ఇచ్చిన పన్ను ప్రోత్సాహకాలు అప్పటి పరిస్థితులకు సరైనవే.. కావొచ్చుని, ఇప్పుడు ఈక్విటీ మార్కెట్లపై ఆసక్తి పెరిగిన నేపథ్యంలో ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

# డాక్టర్ నోరి దత్తాత్రేయుడికి మెగాస్టార్ చిరంజీవి ఆతిథ్యం



**జనవరి 31, ప్రజావినికిడి,**
ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు, పద్మభూషణ్ పురస్కార గ్రహీత డాక్టర్ నోరి దత్తాత్రేయుడితో మెగాస్టార్ చిరంజీవి భేటీ అయ్యారు. ఇటీవల పద్మభూషణ్ పురస్కారం అందుకున్న డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని చిరంజీవి తన నివాసానికి ఆహ్వానించి, ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ భేటీపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు. "అధునాతన కేన్సర్ చికిత్సలో అసాధారణమైన సేవలకు గాను 'పద్మభూషణ్' గౌరవం పొందిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారికి ఆతిథ్యం ఇవ్వడం, ఆయనతో అద్భుతమైన క్షణాలను గడపడం గౌరవంగా భావిస్తున్నాను. ఆయన సేవా ప్రయాణం, అంకితభావం, నిజాయతీ తరతరాలకు నిజమైన స్ఫూర్తిగా నిలుస్తాయి. ఆయనకు నా హృదయపూర్వక అభినందనలు, ప్రగాఢ గౌరవాన్ని తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.ఈ భేటీకి సంబంధించిన ఫొటోలను చిరంజీవి షేర్ చేయడంతో అవి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఫెడ్ రిజర్వ్ ఛైర్మన్‌గా కెవిన్ వాష్

## ట్రంప్ ప్రకటనతో అనూహ్య మార్పులు -బంగారం, వెండి ధరలపై తీవ్ర ప్రభావం




వాషింగ్టన్ **జనవరి 31, ప్రజావినికిడి,** తాజాగా బంగారం మరియు వెండి ధరలు అనూహ్యంగా పడిపోవడానికి కారణం కెవిన్ వాష్ అని ఆర్థిక విశ్లేషకులు గుర్తించారు. ట్రంప్ ఆయనను ఫెడరల్ రిజర్వ్ తదుపరి ఛైర్మన్‌గా నామినేట్ చేయడంతో గ్లోబల్ మార్కెట్లు ఆందోళనకై గురయ్యాయి. ఫెడరల్ రిజర్వ్ మాజీ గవర్నర్లు వడ్డీ రేట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తారని మార్కెట్ ఇన్వెస్టర్లు బాగా తెలుసు. వడ్డీ రేట్లు పెరిగే అవకాశం ఉన్నందున డాలర్ బలోపేతం ఎక్కువగా జరుగుతుందని అంచనా వేశాయి. దీని వల్ల ఇన్వెస్టర్లు భయాందోళనకు లోనై బంగారం, వెండి అమ్మకాలను భారీగా పెంచారు, ఫలితంగా ధరలు కుప్పకూలిపోయాయి. గతంలో కూడా ఫెడరల్ రిజర్వ్ గవర్నర్లు నామినేట్ అయ్యినప్పుడు బంగారం మరియు వెండి ధరల్లో మార్పులు నమోదయ్యాయి. సాధారణంగా, వడ్డీ రేట్లు పెరిగే సూచనలు వస్తే సౌకర్యవంతమైన ఇన్వెస్ట్‌మెంట్స్ పట్ల భయం పెరుగుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో, భౌతిక ధాతువులకు దారిచూపే డిమాండ్ తగ్గిపోతుంది, తద్వారా మార్కెట్ ధరల్లో తగ్గుదల జరుగుతుంది. అంచనాలు, భవిష్యత్తు ధోరణులు మార్కెట్ విశ్లేషకులు, ఈ పరిస్థితి కొంతకాలం కొనసాగవచ్చు అని అంచనా వేస్తున్నారు. డాలర్ బలోపేతం పెరగడం, వడ్డీ రేట్లపై నష్ట భయం, అలాగే అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు బంగారం, వెండి ధరలకు ప్రభావం చూపుతాయి. ఇన్వెస్టర్లు సురక్షిత ఆస్తులపై దృష్టి సారిస్తే, ధరల పునరుద్ధరణ కొంత ఆలస్యమవుతుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి చీఫ్‌గా ఆ విభాగం మాజీ అధికారి కెవిన్ వార్ష్ (55)ను నామినేట్ చేస్తున్నట్లు ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ప్రస్తుత చీఫ్ జెరోమ్ పావెల్ పదవీకాలం మేలో ముగియనుండగా.. ఈ స్థానంలో కెవిన్ రానున్నారు. 2017లో ఫెడ్ చీఫ్‌గా పావెల్‌ను ఎంపిక చేసుకున్న ట్రంప్.. వడ్డీ రేట్లను త్వరగా తగ్గించడం లేదని ఆయనపై తీవ్ర విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజా నిర్ణయంపై ట్రంప్ స్పందిస్తూ.. కెవిన్ తనకు చాలా ఏళ్లుగా తెలుసునని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన ఉత్తమ ఫెడ్ చీఫ్‌లలో ఒకరు కావడంలో సందేహం లేదన్నారు. ఆయన ఎప్పటికీ నిరాశపరచడని పేర్కొంటూ ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్టు చేశారు. అయితే, అధ్యక్షుడి నియామకానికి సెనేట్ ఆమోదం తెలపాల్సి ఉంటుంది.ఫెడరల్ బోర్డు ఆఫ్ గవర్నర్స్‌లో కెవిన్ వార్ష్ 2006 నుంచి 2011 వరకు సభ్యుడిగా ఉన్నారు. 35 ఏళ్ల వయసులోనే ఆ బాధ్యతలు చేపట్టిన అతిపిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం స్టాన్‌ఫర్డ్ బిజినెస్ స్కూల్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

------

# టీటీడీ కీలక నిర్ణయం..

## తిరుమలలో శ్రీవారి డాలర్ల అమ్మకాలు బంద్




**జనవరి 31, ప్రజావినికిడి,**
టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలో విక్రయించే శ్రీవారి బంగారం, వెండి డాలర్ల అమ్మకాలను తాత్కాలికంగా నిలిపివేసింది. దేశవ్యాప్తంగా బంగారం ధరలు విపరీతంగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. బయట మార్కెట్ ధరలతో పోలిస్తే టీటీడీ డాలర్ల ధరలు తక్కువగా ఉండటంతో వాటిని కొనుగోలు చేసేందుకు భక్తులు ఎగబడటంతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి విక్రయ కౌంటర్‌ను మూసివేశారు.గత కొంతకాలంగా బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయితే, టీటీడీ నిబంధనల ప్రకారం డాలర్ల ధరలను వారానికి ఒకసారి (ప్రతి మంగళవారం) మాత్రమే సవరిస్తారు. కానీ, బులియన్ మార్కెట్‌లో ధరలు రోజూ మారుతుండటంతో టీటీడీకి ఆర్థికంగా నష్టం వాటిల్లుతోంది. ఈ వ్యత్యాసాన్ని గమనించిన భక్తులు 5 గ్రాములు, 10 గ్రాముల డాలర్లను కొనేందుకు ఆసక్తి చూపారు. దీంతో అమ్మకాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ఈ నష్టాలను నివారించి, విక్రయాల్లో పారదర్శకత పెంచేందుకు టీటీడీ కొత్త విధానాన్ని తీసుకురానుంది. ఇకపై తిరుపతి బులియన్ మార్కెట్‌కు అనుగుణంగా రోజువారీ ధరలను ప్రకటించి డాలర్లను విక్రయించాలని భావిస్తోంది. అంతేకాకుండా శ్రీవారి దర్శనం టికెట్ ఉన్న భక్తులకు మాత్రమే ఒక డాలర్ చొప్పున అమ్మాలని యోచిస్తోంది. రూ.50 వేలు దాటిన కొనుగోళ్లకు పాన్ కార్డు వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒకటి, రెండు రోజుల్లోనే ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చి, డాలర్ల విక్రయాలు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో పాకిస్థాన్‌ను ఒక రేంజ్‌లో ఆడుకున్న ఇండియా

క్రికెట్ ప్రపంచంలో ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గ్రౌండ్‌లో బాల్ పడకముందే సోషల్ మీడియాలో యుద్ధం మొదలైపోతుంది. ఇక మ్యాచ్ దగ్గరపడుతోందంటే చాలు.. ఇరు దేశాల ఫ్యాన్స్ మధ్య మాటల తూటాలు పేలుతుంటాయి. తాజాగా ఫిబ్రవరి 15న జరగబోయే హై-వోల్టేజ్ మ్యాచ్ కోసం స్టార్ స్పోర్ట్స్ వదిలిన ఒక వీడియో ఇప్పుడు నెట్టింట మంట పుట్టిస్తోంది. ఈ మధ్యకాలంలో యాడ్స్, ప్రోమోలతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కాస్త ఓవర్ యాక్షన్ చేస్తోంది. ఆస్ట్రేలియాతో సిరీస్ టైమ్‌లో పాత గొడవలను గుర్తుచేస్తూ వాళ్లు వదిలిన వీడియోకి గట్టి కౌంటర్ పడింది. స్టార్ స్పోర్ట్స్ రిలీజ్ చేసిన లేటెస్ట్ టీ20 వరల్డ్ కప్ ప్రోమోలో మన యూట్యూబర్ అభిషేక్ మల్హాన్ (ఫుక్రా ఇన్సాన్) పాకిస్థాన్ ఫ్యాన్‌ని ఓ రేంజ్‌లో ట్రోల్ చేశాడు. మన జెర్సీలు వేసుకున్న ఫ్యాన్స్‌తో కలిసి అభిషేక్ వేసిన సెటైర్లు మామూలుగా లేవు. "ఇండియా మీద గెలవడం మీవల్ల కాదులే" అనేలా ఉన్న ఈ వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పాకిస్థాన్ పాత "మౌకా" యాడ్స్‌కి ఇది పర్ఫెక్ట్ రివెంజ్ అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రోమోలో అంత కాన్ఫిడెన్స్ కనిపించడానికి కారణం లేకపోలేదు. రీసెంట్ రికార్డులు చూస్తే పాకిస్థాన్ పరిస్థితి దారుణంగా ఉంది. మొన్న జరిగిన ఆసియా కప్‌లో ఇండియా ఏకంగా మూడుసార్లు (గ్రూప్ స్టేజ్, సూపర్




4, ఫైనల్ రౌండ్స్ కలుపుకొని) పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించింది. గత 15 ఏళ్ల రికార్డ్స్ తీస్తే.. రెండు జట్ల మధ్య జరిగిన 32 మ్యాచ్‌ల్లో ఇండియా ఏకంగా 24 సార్లు గెలిచింది. ఎప్పుడో అరుదుగా, పొరపాటున పాకిస్థాన్ గెలిస్తే అది 'అప్సెట్' కింద లెక్కే తప్ప, వాళ్ల డామినేషన్ ఎక్కడా కనిపించడం లేదు. ఆసియా కప్ గెలిచాక జరిగిన డ్రామా అంతా ఇంతా కాదు. పొలిటికల్ కారణాల వల్ల ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధికారుల చేతుల మీదుగా ట్రోఫీ తీసుకోవడానికి భారత క్రికెటర్లు ఇష్టపడలేదు. అందులో పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ చైర్మన్ మొహ్సిన్ నక్వీ కూడా ఉండటంతో, డిప్లొమాటిక్ టెన్షన్స్ గ్రౌండ్‌లో కూడా క్లియర్‌గా కనిపించాయి. ఈ గొడవలన్నీ ఫిబ్రవరి 15న జరగబోయే మ్యాచ్‌ను మరింత సీరియస్‌గా మార్చేశాయి. వచ్చే నెల 15న జరగబోయే ఈ బిగ్ ఫైట్‌కి శ్రీలంకలోని కొలంబో వేదిక కానుంది.

# పాకిస్థాన్‌పై వైభవ్ బదులు తీర్చుకుంటాడా..?



అండర్-19 వరల్డ్ కప్ 2026లో అసలైన సమరానికి సమయం ఆసన్నమైంది. ఫిబ్రవరి 1వ తేదీన క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే భారత్ వర్సెస్ పాకిస్థాన్ మహా సంగ్రామం జరగనుంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో అందరి కళ్లు టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీపైనే ఉన్నాయి. ఐపీఎల్ వేలంలో రికార్డు ధర పలికి వార్తల్లో నిలిచిన వైభవ్, ఈ మ్యాచ్‌లో చెలరేగితే భారత్‌కు విజయం నల్లేరుపై నడకే. అయితే పాకిస్థాన్‌పై వైభవ్‌కు ఉన్న గత రికార్డులు మాత్రం అంత ఆశాజనకంగాలేవు. ఈ నేపథ్యంలో పాత లెక్కలు సరిచేయడానికి వైభవ్ సిద్ధమవుతున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు పాకిస్థాన్‌పై మూడు అండర్-19 వన్డేలు ఆడాడు. అయితే ఈ మూడు మ్యాచ్‌ల్లో కలిపి అతను చేసిన పరుగులు కేవలం 32 మాత్రమే. సగటు కేవలం 10.66గా ఉంది. గత ఏడాది జరిగిన అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో భారత్ ఓడిపోయినప్పుడు, వైభవ్ చేసిన 26 పరుగులే పాకిస్థాన్‌పై అతని అత్యధిక స్కోరు. అంటే, ఒక స్టార్ బ్యాటర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వైభవ్‌కు పాక్ ఒక పెద్ద సవాలుగా మారింది. ఈసారి వరల్డ్ కప్ వేదికగా తనపై ఉన్న విమర్శలకు సమాధానం చెప్పడమే కాకుండా, తన వ్యక్తిగత రికార్డును మెరుగుపరుచుకునేందుకు ఇది గొప్ప అవకాశం. పాకిస్థాన్‌ను ఓడించడం కేవలం ప్రతిష్టాత్మకమే కాదు, టెక్నికల్‌గా కూడా భారత్‌కు చాలా ముఖ్యం. రేపటి మ్యాచ్‌లో భారత్ గెలిస్తే, పాకిస్థాన్ టోర్నీ నుంచి దాదాపు నిష్క్రమించినట్టే. ఈ మ్యాచ్ గురించి వైభవ్ సహచర ఆటగాళ్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే, విహాన్ మల్హోత్రా, అభిజ్ఞాన్ కుండు, దీపేష్ దేవేంద్రన్, హేనిల్ పటేల్ ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ ఆటగా పరిగణిస్తూనే, తమ అత్యుత్తమ ప్రదర్శన ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఒత్తిడికి లోనుకాకుండా సహజ సిద్ధమైన ఆట ఆడటమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. అండర్-19 వరల్డ్ కప్ చరిత్రను తిరగేస్తే భారత్, పాకిస్థాన్ జట్లు ఇప్పటివరకు 10 సార్లు తలపడ్డాయి. విశేషమేమిటంటే..రెండు జట్లు తలో 5 మ్యాచ్‌లు గెలిచి సమానంగా ఉన్నాయి. ఈ రికార్డును బట్టి చూస్తే రేపటి మ్యాచ్ ఎంత హోరాహోరీగా సాగనుందో అర్థం చేసుకోవచ్చు. భారత్ తన ఆరో విజయం కోసం చూస్తుంటే, పాక్ తన ఆధిపత్యాన్ని చాటుకోవాలని తహతహలాడుతోంది. వైభవ్ సూర్యవంశీ క్రీజులో నిలబడితే పాక్ బౌలర్లకు కష్టాలు తప్పవు.

# 17 ఏళ్ల తర్వాత రోహిత్ సారథ్యంలో మళ్లీ చరిత్ర సృష్టించిన భారత్



క్రికెట్ ప్రపంచంలో టీ20 ఫార్మాట్‌కు ఉన్న ఆదరణ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తక్కువ టైమ్‌లో ఎక్కువ ఎంటర్టైన్మెంట్ ఇచ్చే ఈ మెగా టోర్నీలో టీమిండియా ప్రస్థానం చాలా డిఫరెంట్ గా సాగింది. కొన్నిసార్లు ఆకాశమంత ఎత్తులో ఉంటే.. ఇంకొన్ని సార్లు ఊహించని ఓటములతో కిందకు పడిపోయింది. పరుగుల వరద పారించినా.. వికెట్లు కూల్చినా మనోళ్ల తర్వాతే ఎవరైనా అనిపించినా ఐసీసీ మొదటి టీ20 ట్రోఫీ గెలిచిన తరువాత మాత్రం మళ్ళీ చాలా టైమ్ పట్టింది. 2007లో ధోనీ సేన సృష్టించిన వండర్ నుంచి 2024లో రోహిత్ శర్మ కళ్లలో నీళ్లు తెప్పించిన విక్టరీ వరకు అసలు టీమ్ఇండియా ప్రయాణం ఎలా సాగింది 2007లో సౌత్ ఆఫ్రికా వేదికగా జరిగిన మొదటి టీ20 వరల్డ్ కప్ ఒక మర్చిపోలేని జ్ఞాపకం. సచిన్, రాహుల్, గంగూలీ శకం ముగింపు తరువాత సీనియర్ ఆటగాళ్లు లేకుండా, ఎంఎస్ ధోనీ సారథ్యంలో యువ జట్టు బరిలోకి దిగింది. అంచనాలు ఏమాత్రం లేని స్థితి నుంచి అద్భుత ప్రదర్శనతో ఫైనల్ చేరింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన ఆ ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్ట. చివరి ఓవర్‌లో శ్రీశాంత్ పట్టిన ఆ క్యాచ్ భారత్‌ను మొదటిసారి టీ20 విశ్వవిజేతగా నిలబెట్టింది. ఈ విజయమే భారత్‌లో ఐపీఎల్ వంటి భారీ లీగ్ రావడానికి, టీ20 ఫార్మాట్ ప్రాచుర్యం పొందడానికి పునాది వేసింది. మొదటి టీ20 వరల్డ్ కప్ విజయం తరువాత టీమ్ఇండియాకు పెద్దగా కలిసి రాలేదు. వరుసగా సీనియర్లు ఫామ్ కోల్పోవడం కూడా జరిగింది. 2009లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమ్ఇండియా, సెమీస్ చేరడంలో విఫలమైంది. అలాగే 2010లో వెస్ట్ ఇండీస్‌లో జరిగిన టోర్నీలో కూడా రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. ఈ రెండు టోర్నీల్లోనూ అంచనాలు భారీగా ఉన్నా, ఫలితాలు మాత్రం ఆశించిన స్థాయిలో రాలేదు. 2012లో శ్రీలంక వేదికగా జరిగిన టోర్నీలో భారత్ సెమీఫైనల్ చేరుతుందనుకున్నా, కేవలం కొద్ది తేడాతో ఆ అవకాశాన్ని మిస్ చేసుకుంది. ఇక 2014లో భారత్ తన ప్రతాపం చూపించింది. అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్ వరకు దూసుకెళ్లింది. కానీ టైటిల్ పోరులో శ్రీలంక చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓటమి పాలై రన్నరప్‌గా మిగిలిపోయింది. ఈ ఓటమి అప్పట్లో టీమ్ఇండియా ఫ్యాన్స్‌ను చాలా బాధించింది. అప్పటికే వన్డే వరల్డ్ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్, ఈ కప్పు కూడా గెలుస్తుందని అందరూ ఆశించారు. కానీ అనుకున్నట్లు జరగలేదు. 2016లో ఆతిథ్యమిచ్చిన భారత్ వరల్డ్ కప్‌లో ఫేవరెట్ జట్టుగా బరిలోకి దిగింది. అయితే సెమీఫైనల్‌లో వెస్ట్ ఇండీస్ మన కలలను చిదిమేసింది. ముంబైలో జరిగిన ఆ పోరులో విండీస్ ఏడు వికెట్ల తేడాతో గెలిచి భారత్‌ను టోర్నీ నుంచి పంపించేసింది. ఆ తర్వాత కరోనా వల్ల విరామం రావడంతో 2021లో దుబాయ్‌లో టోర్నీ జరిగింది. ఈ ఎడిషన్ భారత్‌కు ఒక పీడకల లాంటిది.

# గాయంతోనే జ్వెరెవ్‌ను చిత్తు చేసిన అల్కరాజ్!



మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో టెన్నిస్ ప్రపంచం ఓ అద్భుతమైన పోరాటాన్ని వీక్షించింది. టెన్నిస్ ఫ్యాన్స్ దశాబ్దాల పాటు గుర్తుంచుకునే అద్భుత ఘట్టం రోడ్ లేవర్ ఎరీనాలో ఆవిష్కృతమైంది. స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్కరాజ్, జర్మనీ దిగ్గజం అలెగ్జాండర్ జ్వెరెవ్‌ల మధ్య 5 గంటల పాటు సాగిన మెగా వార్‌లో అల్కరాజ్ విజేతగా నిలిచాడు. తొడ, నడుము గాయంతో విలవిల్లాడుతున్నా ఏ మాత్రం పట్టువదలకుండా పోరాడి తన కెరీర్లో మొదటిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో కార్లోస్ అల్కరాజ్ తీవ్రమైన నొప్పితో కోర్టులోనే కుప్పకూలాడు. ఆయనకు మెడికల్ టైమ్-అవుట్ ఇవ్వడంపై జ్వెరెవ్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు. కండరాలు పట్టివేస్తే టైమ్-అవుట్ ఇవ్వకూడదనే నిబంధనను ఆయన గుర్తు చేశాడు. అయితే అల్కరాజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆట కాసేపు నిలిచిపోయింది. తొలి రెండు సెట్లను 6-4, 7-6(5)తో గెలుచుకున్న అల్కరాజ్‌కు, గాయం తర్వాత జ్వెరెవ్ గట్టి పోటీ ఇచ్చాడు. తర్వాతి రెండు సెట్లను టై-బ్రేకర్లలో గెలిచిన జ్వెరెవ్ మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లాడు. ఐదో సెట్‌లోనూ జ్వెరెవ్ 3-1తో ముందంజలో ఉన్నప్పుడు అల్కరాజ్ కథ ముగిసిందని అందరూ భావించారు. కానీ కాలికి బ్యాండేజీతోనే సింహంలా పోరాడిన అల్కరాజ్.. వరుస గేమ్ పాయింట్లతో 7-5తో చివరి సెట్‌ను కైవసం చేసుకుని మ్యాచ్‌ను ముగించాడు. వచ్చే ఆదివారం జరగబోయే ఫైనల్‌లో అల్కరాజ్ విజయం సాధిస్తే, టెన్నిస్ చరిత్రలో అత్యంత పిన్న వయసులో 'కెరీర్ గ్రాండ్ స్లామ్' (నాలుగు ప్రధాన టైటిల్స్ గెలవడం) పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ఓపెన్ ఎరాలో ఈ ఘనత సాధించిన ఎనిమిదో ఆటగాడిగా ఆయన నిలుస్తారు. ఫైనల్‌లో అల్కరాజ్, నొవాక్ జకోవిచ్ లేదా యానిక్ సినర్‌తో తలపడనున్నారు. ఆదివారం మెల్‌బోర్న్ పార్క్ ఓ సరికొత్త చరిత్రకు సాక్షిగా నిలవబోతోంది.

# ఆస్ట్రేలియా ఓపెన్ 2026 విజేతగా ఎలైనా రైబకినా

తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడిన రైబకినా ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్థాన్ స్టార్ ఎలైనా రైబకినా నిలిచింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-4, 4-6 తేడాతో ఐదో సీడ్ ఎలైనా రైబకినా చేతిలో ఓటమిపాలైంది. అద్వితీయమైన ప్రదర్శనతో వరల్డ్ నెంబర్ వన్ సబలెంకాకు షాకిచ్చిన ఎలైనా రైబకినా కెరీర్‌లో తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడింది. ఓవరాల్‌గా ఎలైనా రైబకినాకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్. అంతకుముందు వింబుల్డన్ 2022 టైటిల్ గెలిచింది. తాజా విజయంతో ఆస్ట్రేలియా ఓపెన్ 2023 ఫైనల్లో సబలెంకా చేతిలో ఎదరైనా పరాజయానికి రైబకినా ప్రతీకారం తీర్చుకుంది. ఆస్ట్రేలియా ఓపెనర్ 2026 విజేతగా నిలిచిన ఎలైనా రైబకినాకు రూ.25 కోట్ల 25 లక్షల రూపాయల ప్రైజ్‌మనీ లభించింది. ఈ గెలుపుతో రైబకినా తన కెరీర్ బెస్ట్ ర్యాంకింగ్ నెంబర్



3కి చేరుకోనుంది. సుమారు 2 గంటల 18 నిమిషాల పాటు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ఎలెనా రైబకినా పై చేయి సాధించింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఒక దశలో రైబకినా 0-3తో వెనుకంజలో నిలిచింది. దాంతో సబలెంకా విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ రైబకినా నేలకు కొట్టిన బంతిలా పుంజుకొని వరుస గేమ్‌లు గెలిచి సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన రైబకినా 37 నిమిషాల్లోనే 6-4తో గెలిచింది. రెండో సెట్‌లో సబలెంకా పుంజుకోవడంతో పోరు హోరాహోరీగా మారింది. 55 నిమిషాల పోరాటం తర్వాత 6-4తో సబలెంకా రెండో సెట్ కైవసం చేసుకుంది. దాంతో నిర్ణయాత్మక మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. అత్యంత ఉత్కంఠగా సాగిన ఈ సెట్‌లో రైబకినా వెనుకంజలో నిలిచినా.. పట్టు విడవకుండా పోరాడి 46 నిమిషాల్లో సెట్‌ను కైవసం చేసుకోవడంతో పాటు తొలి టైటిల్‌ను ముద్దాడింది. ఈ ఓటమిని తట్టుకోలేకపోయిన సబలెంకా తన సీట్లో కూర్చొని వెక్కి వెక్కి ఏడ్చింది. మూడో సెట్‌లో 3-0తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ మ్యాచ్ చేజారడాన్ని ఆమె తట్టుకోలేకపోయింది. ఇప్పటి వరకు నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన సబలెంకా.. మరో నాలుగు ఫైనల్లో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో ఒక సెట్ కూడా కోల్పోకుండా విజయాల పరంపర కొనసాగించిన సబలెంకాకు రైబకినా బ్రేక్ వేసింది. 2001, 2002 ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఛాంపియన్ అయిన జెన్నిఫర్ కాప్రియాటి చేతుల మీదుగా రైబకినా టైటిల్ అందుకుంది.



# ల్యాండ్ మార్క్ మూవీ..

## టాలీవుడ్ కింగ్ 'టార్గెట్' అదేనా?

టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున సోలో హీరోగా సిల్వర్ స్క్రీన్ పై కనిపించి చాలా కాలమే అయింది. రీసెంట్ గా వచ్చిన కూలీ, కుబేర వంటి చిత్రాల్లో నెగెటివ్ షేడ్స్ లేదా సైడ్ క్యారెక్టర్స్ కే పరిమితమైన నాగ్ నుంచి ఓ సాలిడ్ కమర్షియల్ మూవీ రావాలని అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ వేచి చూసే రోజులకు ఎండ్ కార్డ్ పడినట్టే కనిపిస్తుంది.కెరీర్ లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ సినిమాను నాగార్జున సైలెంట్ గా సెట్స్ పైకి తీసుకెళ్లారు. కోలీవుడ్ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై స్వయంగా నాగార్జున గ్రాండ్ గా నిర్మిస్తున్నారు.గతేడాది ఎలాంటి హడావుడి లేకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించిన మేకర్స్, అప్పటి నుంచి సీక్రెట్ గా షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు పోస్టర్ గానీ, కాన్సెప్ట్ వీడియో గానీ విడుదల చేయకపోవడం విశేషం. ప్రస్తుతం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. టాకీ పార్ట్ దాదాపు పూర్తి దశకు చేరుకున్నట్టు సమాచారం.షూటింగ్ పూర్తయ్యే వరకు కూడా సీక్రెట్ గా ఉంచాలన్నది నాగార్జున ప్లాన్. అందుకే మేకర్స్ ఎలాంటి అప్‌డేట్స్ ఇవ్వడం లేదు. అయితే సమ్మర్ చివరికి చిత్రీకరణ పూర్తి చేసి, దసరా టార్గెట్ గా గ్రాండ్ రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు ట్రేడ్ వర్గాల సమాచారం. సరైన సమయానికి రిలీజ్ డేట్ ప్రకటించేలా నాగ్ ప్లాన్ చేసుకుంటున్నారు. టైటిల్ కూడా అప్పుడే అనౌన్స్ చేయనున్నారని సమాచారం.అయితే లాటరీ కింగ్ అనే టైటిల్ ను కూడా పరిశీలిస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రావాల్సి ఉంది. అదే సమయంలో చిత్రంలో నాగార్జునకు జోడీగా టబు నటించనున్నట్టు ఇటీవల ఆయన కన్ఫర్మ్ చేశారు. వీరిద్దరి మధ్య రొమాంటిక్ యాంగిల్ కూడా ఉండనున్నట్లు సమాచారం. నాట్యం ఫేమ్ సుస్మితా భట్ మరో హీరోయిన్ గా ఎంపికైనట్టు ప్రచారం సాగుతోంది.కథ ఆధారంగా నాగ్ మూడు వేర్వేరు గెటప్స్‌లో కనిపిస్తారని, మొత్తం ముగ్గురు హీరోయిన్లు ఉంటారని టాక్. జోనర్ విషయానికి వస్తే యాక్షన్, ఎమోషన్స్ ఉన్న కథతో సినిమా రూపొందుతోందట.



# మాట నిలబెట్టుకున్న రామ్ చరణ్...

## 500 మంది డ్యాన్సర్లకు ఉచిత ఆరోగ్య బీమా

ఝగ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన ఉదార స్వభావాన్ని మరోసారి చాటుకున్నారు. టాలీవుడ్ డ్యాన్సర్స్ అసోసియేషన్‌లోని సుమారు 500 మంది సభ్యులు, వారి కుటుంబాలకు ఉచితంగా ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేందుకు ముందుకు వచ్చారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేరుస్తూ, హెల్త్ కార్డుల పంపిణీకి సంబంధించిన ప్రతిపాదనను తాజాగా ఆమోదించారు.
సినిమా షూటింగ్‌లలో ఎంతో శ్రమించే డ్యాన్సర్లు ప్రమాదాలకు గురైనప్పుడు లేదా అనారోగ్యం బారిన పడినప్పుడు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే సదుద్దేశంతో చరణ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పథకం ద్వారా ప్రతి డ్యాన్సర్ కుటుంబానికి సమగ్ర ఆరోగ్య బీమా అందనుంది. ఇందుకోసం ఆయన సుమారు రూ.50 లక్షల వరకు వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది.తన తండ్రి, మెగాస్టార్ చిరంజీవి బాటలోనే సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న చరణ్, ఈ కార్యక్రమాన్ని తన భార్య ఉపాసనతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం 'పెద్ది' వంటి భారీ చిత్రాలతో బిజీగా ఉన్నప్పటికీ, సినీ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడంపై డ్యాన్సర్ సంఘాలు, పరిశ్రమ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. చరణ్ తీసుకున్న ఈ నిర్ణయం 500 కుటుంబాలకు వైద్యపరమైన భరోసా కల్పించిందని, ఆయన నిజమైన హీరో అని ప్రశంసిస్తున్నాయి.

# హైప్ క్రియేట్ చేసినా.. ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

## సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మంక పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా





# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న డైరెక్టర్ అనిల్ రావిపూడి

టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ఈరోజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. సంక్రాంతికి విడుదలై రూ. 360 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ సినిమా భారీ విజయానికి కృతజ్ఞతగా ఆయన స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి, తన తదుపరి ప్రాజెక్ట్‌పై కీలకమైన అప్‌డేట్ ఇచ్చారు. తన నెక్స్ట్ సినిమాకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన చేస్తానని స్పష్టం చేశారు. దీంతో ఆయన తర్వాతి చిత్రం ఎవరితో ఉండనుందనే దానిపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం.. అనిల్ రావిపూడి తన తర్వాతి చిత్రాన్ని విక్టరీ వెంకటేశ్‌తో చేసే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. ఇది భారీ మల్టీస్టారర్‌గా ఉండనుందని, ఇందులో తమిళ నటుడు కార్తీ లేదా మలయాళ స్టార్ ఫహద్ ఫాజిల్ కీలక పాత్రలో కనిపించవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు వినోదాత్మక చిత్రాలతో ఆకట్టుకున్న ఆయన, ఈసారి పూర్తి భిన్నమైన జానర్‌లో సినిమా తీసేందుకు స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

# హీరోగా దర్శకుడు.. నిర్మాతగా రజనీ కుమార్తె.. ఆసక్తికరంగా 'విత్ లవ్' ట్రైలర్




సూపర్ స్టార్ రజనీకాంత్ కుమార్తె సౌందర్య రజనీకాంత్ నిర్మాణంలో ఓ కొత్త ప్రేమకథా చిత్రం రాబోతోంది. 'విత్ లవ్' పేరుతో తెరకెక్కుతున్న ఈ సినిమాతో దర్శకుడు అభిషన్ జీవింత్ హీరోగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 6న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా తెలుగు ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.
గతంలో 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రానికి దర్శకత్వం వహించి గుర్తింపు తెచ్చుకున్న అభిషన్, ఈ సినిమాతో కథానాయకుడిగా తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మదన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మలయాళీ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తోంది. విడుదలైన ట్రైలర్ చూస్తుంటే, ఇదొక స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన ప్రేమకథగా అనిపిస్తోంది. యువతను ఆకట్టుకునే భావోద్వేగాలు, అందమైన విజువల్స్, ఆహ్లాదకరమైన సంగీతం ట్రైలర్‌లో ఆకట్టుకుంటున్నాయి.ఈ సినిమాకు సీన్ రోల్డాన్ సంగీతం అందిస్తుండగా, శ్రేయాస్ కృష్ణ సినిమాటోగ్రాఫర్. కావ్య అనిల్, సచిన్ నాచిప్పన్, తేని మురుగన్ వంటి వారు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సూపర్ స్టార్ కుమార్తె నిర్మిస్తున్న ఈ ప్రేమకథా చిత్రం ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి.

# ప్రిన్సెస్ ఆఫ్ టాలీవుడ్ స్టన్నింగ్ లుక్

సూపర్ స్టార్ మహేష్ బాబు గారాల పట్టి సితార ఘట్టమనేనికి తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. ఈ ఫోటోషూట్ లో అంతర్జాతీయ జువెలరీ బ్రాండ్ పీఎంజే కు సితార ప్రమోషన్ చేస్తోంది. ఇక వేదికపై సితార ఘట్టమనేని గ్లింప్స్ చూపరుల దృష్టిని విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. సితార వయసు కేవలం 13. ఇంత చిన్న వయసులో అంతర్జాతీయంగా వేవ్స్ క్రియేట్ చేస్తోందనే చెప్పాలి. మిరుమిట్లు గొలిపే డిజైనర్ దుస్తుల్లో మహేష్ గారాల పట్టీ సితార ఘట్టమనేని ఎంతో క్యూట్ గా, అందంగా కనిపిస్తోంది. తాజాగా విడుదలైన ప్రకటన వీడియోలో సితార అచ్చం ఒక ప్రొఫెషనల్ మోడల్ లాగా గొప్ప ఆత్మవిశ్వాసంతో కనిపించడం హైలైట్. అలా ఠీవిగా కెమెరా ముందు నిలుచున్న తీరు, కళ్లతోనే కోటి భావాలు పలికిస్తూ, అందంగా స్మైలిస్తూ ఒక ప్రొఫెషనల్ మోడల్ నే తలపించింది. భవిష్యత్ లో గొప్ప స్టార్ అయ్యే లక్షణాలు సితారలో కనిపిస్తున్నాయని ఈ లుక్ చూడగానే ఘట్టమనేని అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అందం, స్మైల్, ఎలివేషన్ పరంగా తన తండ్రికి తగ్గ వారసురాలు అంటూ కితాబిచ్చేస్తున్నారు.సితారకు ఇప్పటికే ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. ఇంతకుముందు న్యూయార్క్ లోని -టైమ్స్ స్క్వేర్- బిల్ బోర్డ్ పై మెరిసిన అతి పిన్న వయస్కురాలిగా సితార రికార్డు సృష్టించింది. ఇక సితార లుక్ చూడగానే అచ్చం తన తండ్రిని తలపిస్తోందని చాలా మంది అభిమానులు కితాబచ్చేస్తున్నారు. ప్రిన్సెస్ ఆఫ్ టాలీవుడ్ అంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సితార చాలా చిన్న వయసులో మోడలింగ్ ద్వారా ఆర్జించిన 1 కోటి రూపాయల తొలి పారితోషికాన్ని తన తండ్రి చారిటీ కార్యక్రమాలకు డొనేట్ చేసేయడం నిజంగా ఆశ్చర్యపరిచింది. దీనిని చిన్నారుల గుండె ఆపరేషన్లకు ఖర్చు చేస్తున్నారు. మహేష్ తరహాలోనే సామాజిక సేవలో తాను సైతం అంటూ సితార ముందుకు వస్తోంది. తన జిజ్ఞాస అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613